క్లుప్తంగా

ఎరువులను అందుబాటులో ఉంచాలి


రికార్డులు పరిశీలిస్తున్న ఏడీఏ రాజారత్నం

కొందుర్గు: రైతులకు అవసరమైన ఎరువులను అందుబాటులో ఉంచాలని షాద్‌నగర్ ఏడీఏ రాజారత్నం సూచించారు. సోమవారం ఆయన కొందుర్గు, రామచంద్రాపూర్, వెంకిర్యాల తదితర గ్రామాల్లో పర్యటించి ఎరువులు, విత్తనాల దుకాణాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. డీలర్లు ఈ పాస్ ద్వారానే ఎరువులు విక్రయించాలని సూచించారు. రైతులకు విధిగా బిల్లులు ఇవ్వాలన్నారు. కాల పరిమితి, లాట్ నెంబర్ విధిగా బిల్లుపై రాయాలన్నారు. స్టాకు రిజిస్టర్లను తప్పనిసరిగా ఎప్పటికప్పుడూ నమోదు చేయాలని సూచించారు.

కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా సింగపాగ అనిల్


అనిల్‌కుమార్‌కు నియామకపత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే

షాద్‌నగర్: మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా సోలీపూర్‌కు చెందిన సింగపాగ అనిల్‌కుమార్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా సోమవారం పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆయనకు నియామకపత్రం అందుకున్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపునకు తనవంతు కృషి చేస్తానని, ప్రభుత్వ ఫలాలను అర్హులైన వారికి అందజేసేందుకు కృషి చేస్తానని అనిల్ అన్నారు. కార్యక్రమంలో నాయకులు చెన్నయ్య, శ్రీశైలంగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా అయ్యప్ప మహాపడి పూజ


మహాపడి పూజ నిర్వహిస్తున్న అర్చకుడు

మొయినాబాద్‌రూరల్: మండల పరిధిలోని అమ్డాపూర్ గ్రామంలో గల అయ్యప్ప సన్నిధానంలో అయ్యప్ప విష్ పూజలో భాగంగా అయ్యప్ప మాల ధరించే స్వాములు ఆదివారం రాత్రి మహాపడి పూజను ఘనంగా నిర్వహించారు. ఈ పూజలో జగన్‌మోహన్‌రెడ్డి దంపతులు పాల్గొన్నారు. దీంతో అమ్డాపూర్‌లో అయ్యప్ప నామస్మరణతో మార్మోగింది. పూజకు విచ్చేసిన స్వాములు స్వామివారి దర్శనం చేసుకొని అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ పూజల్లో గ్రామస్తులు, యువకులు, నాయకులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ కమిటీ ఎన్నిక


కమిటీ సభ్యులతో నాయకులు

కందుకూరు: మండలంలోని నేదునూరులో కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సోమవారం కాంగ్రెస్ మండల కో–ఆర్డినేటర్ ఎండీ అఫ్జల్‌బేగ్, వైస్ ఎంపీపీ శమంతప్రభాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో కమిటీని ప్రకటించారు. గ్రామశాఖ అధ్యక్షుడిగా బొర్రా సురేష్, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ సెల్ అధ్యక్షుడిగా బోయభాస్కర్, అంకగళ్ల జగన్, బనావాత్ శ్రీనివాస్, ఎండీ పర్వేజ్‌లను ఎన్నుకున్నామన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయమే లక్ష్యంగా పని చేయాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు మాధవరెడ్డి, సురేందర్‌రెడ్డి, బాబు, అంకగళ్ల సంజీవ, రాకేష్‌గౌడ్, నర్సింహా, రాములు, ఆరోగ్యరెడ్డి, దర్శన్, ఎండీ సద్దాం, పుణ్యమూర్తి శ్రీశైలం, మైసయ్య, రాములు, పరమేశ్వర్, సంజీవరెడ్డి, సురేందర్‌రెడ్డి, శంకర్, బాబుజానీ, రాకేశ్, శివ, మహేశ్, పాండు, శ్రీరాములు, రత్నం, సుధాకర్, జగన్, ఎర్ర నరసింహ, కుమార్, మోత్కూరి యాదయ్య, ఇలియాజ్, అజారుద్దీన్, నాగరాజ్, లోకేశ్ పాల్గొన్నారు.

భానుడి భగభగ

- అత్యధికంగా నమోదవుతున్న ఉష్ణోగ్రతలు
- నిర్మానుష్యంగా మారుతున్న రోడ్లు
- జాగ్రత్తలు అవసరమంటున్న నిపుణులు

షాబాద్: రోజురోజుకు భానుడు తన ప్రభావం చూపుతున్నాడు. ఎండలు పెరుగుతుడడంతో ముమ్ముందు పరిస్థితి ఇంకా ఎలా ఉంటుందోనని జనం బెంబేలెత్తుతున్నారు. ఉదయం 10 గంటలకే ఎండ తీవ్రత పెరుగుతోంది. జిల్లాలో ప్రతీ రోజు 40 డిగ్రీలకుపైగానే ఉష్ణోగ్రతలు నమోదవుతుండడంతో రోడ్లన్నీ ఉదయం 11 గంటల నుంచే నిర్మానుష్యంగా మారుతున్నాయి. మండల కేంద్రంలో మధ్యాహ్నం సమయంలో రోడ్లు ఖాళీగా దర్శనమిస్తున్నాయి. మే నెలలో మరింత ఉష్ణోగ్రతలు పెరిగే అవకాశం ఉంది. నిర్లక్ష్యంగా ఉంటే ప్రజలు వడదెబ్బ బారిన పడే ప్రమాదం ఉందని వైద్యాధికారులు సూచిస్తున్నారు.

ఎల్లో అలర్ట్..

పెరుగుతున్న ఉష్ణోగ్రతలతో వాతావరణ శాఖ జిల్లాకు ఎల్లో అలర్ట్ జారీ చేసింది. ప్రజలు ఆరోగ్యం విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు. వడదెబ్బ బారినపడే ప్రమాదం ఉందని, చిన్నారులు, వృద్ధులు చాలా జాగ్రత్తగా ఉండాలని చెబుతున్నారు.

వడదెబ్బ లక్షణాలు

వడదెబ్బ తగిలిన వారిలో కాళ్ల వాపులు, కళ్లు తిరగడం, శరీర కండరాలు పట్టుకోవడం, తీవ్ర జ్వరం వంటి లక్షణాలు కనిపిస్తాయి. అధిక చెమట పట్టడం, తల తిరిగి పడిపోవడం వంటివి జరిగితే వెంటనే సమీపంలోని ఆస్పత్రికి తరలించి సత్వర వైద్యం అందించాలి.

ప్రాథమిక చికిత్స

వడదెబ్బ తగిలిన వ్యక్తిని వెంటనే నీడకు తీసుకెళ్లాలి. చల్లని నీరు, ఐస్‌తో ఒళ్లంతా తుడవాలి.

-చల్లని గాలి తగిలేలా ఉంచాలి.

-ఉప్పు కలిపిన మజ్జిగ, కొబ్బరిబోండా నీళ్లు లేదా చిటికెడు ఉప్పు, చక్కర కలిపిన నిమ్మరసం, గ్లూకోజు ద్రావణం లేదా ఓఆర్ఎస్ తాగించొచ్చు.

-వడదెబ్బ తగిలి అపస్మారక స్థితిలోకి వెళ్తే వెంటనే సమీపంలోని ఆస్పత్రికి తరలించాలి.

వడదెబ్బ బారిన పడకుండా జాగ్రత్తలు

- వేసవిలో డీహైడ్రేషన్ అధికంగా ఉంటుంది. రోజుకు కనీసం 15గ్లాసుల నీళ్లు తాగాలి. భోజనం మితంగా చేయాలి.
- ఎండ ఎక్కువగా ఉన్నప్పుడు నీడన, చల్లని ప్రదేశంలో ఉండేందుకు ప్రయత్నించండి.
- ఎండలో వెళ్లేటప్పుడు కళ్లకు సన్‌గ్లాసెస్, తలకు టోపీ వంటివి ధరించండి.
- వేసవిలో ఉదయం, సాయంత్రం సమయాల్లో మాత్రమే బయటికి వెళ్లేలా ప్లాన్ చేసుకోవాలి.
- వేడి వాతావరణంలో శారీరక శ్రమ కార్యక్రమాలు చేయడం మంచిది కాదు.
- ఆహారంలో ఎక్కువగా ద్రవ పదార్థాలు ఉండేలా చూసుకోవాలి.
- ప్రయాణాల్లో సోడియం, ఎలక్ట్రోలైట్ వంటి ద్రావణాలను తాగడం మంచిది.


షాబాద్‌లో నిర్మానుష్యంగా రోడ్డు

చేయకూడని పనులు

- తీవ్ర ఉష్ణోగ్రత ఉన్న సమయంలో ఎక్కువగా తిరగరాదు.
- రోడ్లపై అమ్మే కలుషిత ఆహారం తినొద్దు. ఇంట్లో వండుకున్నవి మాత్రమే తినాలి.
- మాంసాహారం తగ్గించి, తాజా కూరగాయలను ఎక్కువగా ఆహారంలో తీసుకోవాలి.
- నీటి శాతం ఎక్కువగా ఉండే పండ్లు, కూరగాయలను ఆహారంగా తీసుకోవాలి. పుచ్చకాయలు, కీరదోస, కర్భూజ, తాటి ముంజలు, బీరకాయలు, పొట్లకాయలు వంటి వాటిలో నీటి శాతం పుష్కలంగా ఉంటుంది. వీటి ద్వారా శరీరానికి అవసరమైన పోషకాలు అందుతాయి. దీంతో కడుపు నిండినట్లుగా ఉండి, డైట్ కంట్రోల్ అవుతుంది.
- శీతల పానీయాలు, అధికంగా షుగర్ వేసిన జ్యూస్‌లు, మ్యాంగో, సపోటా వంటివి తీసుకుంటే బరువు తగ్గకపోగా, కొత్త సమస్యలు ఉత్పన్నమవుతాయి.
- వేసవిలో ఆకలి తక్కువగా దాహం ఎక్కువగా ఉంటుంది. జీర్ణక్రియలోనూ తేడాలు వస్తుంటాయి. డైట్ పాటిస్తూ కాలానికి అనుగుణంగా ఆహారపదార్థాలను తీసుకోవడం ద్వారా ఆరోగ్యంగా ఉండి బరువును నియంత్రించొచ్చు. నీరు, మజ్జిగ, కొబ్బరి నీరు తీసుకోవాలి.

బయటకు వెళ్లొద్దు..



ఈ ఏడాది ఎండల తీవ్రత ఎక్కువగా ఉంది. పిల్లలు, వృద్ధులతో పాటు ప్రజలు ఎండతీవ్రత ఎక్కువగా ఉన్న సమయంలో బయటకు వెళ్లకుండా ఉండేందుకు ప్రయత్నించాలి. అత్యవసరమైతే తలకు టోపీ ధరించి వెళ్లాలి. ద్రావణాలు ఎక్కువగా తీసుకోవాలి. ఓఆర్ఎస్ ప్యాకెట్లు, ఐవీ ఫ్లూయిడ్స్ జిల్లాలోని అన్ని ప్రభుత్వ ఆస్పత్రుల్లో అందుబాటులో ఉంచాం. ఇంట్లోనే ఉండే పిల్లలకు వేడి తగలకుండా జాగ్రత్తలు తీసుకోవాలి.

– డాక్టర్ దామోదర్, జిల్లా ఉపవైద్యాధికారి

ఆసుపత్రికి నక్షబాట ఏర్పాటు చేయాలి

షాబాద్: చందనవెళ్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వెళ్లేందుకు నక్షబాటను ఏర్పాటు చేయాలిని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు చేవెళ్ల స్వామి తెలిపారు. సోమవారం చేవెళ్లలో ఆర్డీఓ సాయిరాంకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చందనవెళ్లి భూముల్లో ఏర్పాటు చేసిన పరిశ్రమలకు కేటాయించిన 190 సర్వే నెంబర్ నుంచి చందనవెళ్లి– అంతిరెడ్డిగూడకు గ్రామ నక్ష ప్రకారం బండ్ల బాట ఉంది. దానిని ఆక్రమించి ఓ ప్రైయివేట్ కంపెనీ ఏర్పాటు చేశారు. దారి మూసివేయడంతో చందనవెళ్లిలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లేందుకు బాట లేకుండా పోయింది. గర్భిణులు, ప్రజలు, గుండె జబ్బులు తదితర అనారోగ్య సమస్యలకు ఆసుపత్రికి వెళ్లాలంటే హైతాబాద్ మీదుగా 8 కిలోమీటర్ల దూరం వెళ్లాల్సి వస్తోందన్నారు. కావున అధికారులు స్పందించి నక్షబాట ఏర్పాటు చేయాలని కోరారు. కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు ఉన్నారు.


ఆర్డీఓ సాయిరాంకు వినతిపత్రం అందజేస్తున్న స్వామి, తదితరులు

విద్యతోనే బంగారు భవిష్యత్

సినీ నటుడు, యాంకర్ బిత్తిరి సత్తి

చేవెళ్ల: విద్యతోనే విద్యార్థుల భవిష్యత్‌కు బంగారు బాట పడుతుందని సినీ నటుడు, యాంకర్ బిత్తిరి సత్తి అలియాస్ కావలి రవికుమార్ అన్నారు. మండలంలోని ఆలూరు గ్రామంలో గల తక్షశిల ఉన్నత పాఠశాల 16వ వార్షికోత్సవాన్ని పాఠశాల చైర్మన్ సయ్యద్ బాబర్ ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా ఆయన పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించి విద్యార్థులతో కలిసి ఆడుతూ పాడుతూ వారిని నవ్వించారు. ముందుగా గ్రామంలో అంబేడ్కర్ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. బిత్తిరి సత్తి వచ్చాడని తెలియటంతో గ్రామంలోని ప్రజలు సైతం పెద్ద సంఖ్యలో కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా బిత్తిరి సత్తి విద్యార్థులను ఒక వైపు నవ్విస్తూనే వారిని బాగా చదువుకోవాలని ప్రోత్సహించాడు. ఈ ప్రాంతానికి చెందిన వ్యక్తిగా తనకు మండలంలోని అన్ని గ్రామాలతో పరిచయం ప్రత్యేక అనుబంధం ఉందని చెప్పారు. విద్యార్థులు బాగా కష్టపడి చదివిదే తప్పకుండా మంచి ఫలితాలు వస్తాయని చెప్పారు. ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు చెప్పిన మాటలు వినాలన్నారు. 16 ఏళ్లగా గ్రామంలోని విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాలనే సంకల్పంతో ముందుకు సాగుతున్న పాఠశాల చైర్మన్, విద్యారత్న జాతీయ అవార్డు గ్రహీత సయ్యద్ బాబర్‌ను ప్రత్యేకంగా అభినందించాల్సిందేనన్నారు. ఈ సందర్భంగా విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆటాపాటలతో అలరించారు. విద్యార్థుల ఆటపాటల్లో బిత్తిరి సత్తి పాల్గొని వారితో ఆడిపాడి అందరినీ నవ్వించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, గ్రామ నాయకులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.


సాంస్కృతిక కార్యక్రమాల్లో బిత్తిరి సత్తి

ఘనంగా సుందరమ్మ బోనాలు


బోనాల ఊరేగింపులో శివసత్తుల పూనకాలు

మొయినాబాద్‌రూరల్: మండల పరిధిలోని ఎన్కెపల్లి గ్రామంలో సుందరమ్మ అమ్మవారి బోనాల ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. సోమవారం మండల పరిధిలోని ఎన్కెపల్లి గ్రామంలో సుందరమ్మ ఆలయాన్ని గ్రామానికి చెందిన ముదిగొండ జంగయ్యయాదవ్ ఆధ్వర్యంలో నిర్మించారు. ఈ నూతన ఆలయంలో విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమంతో పాటు బోనాల ఉత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా శివసత్తుల పూనకాలు, పోతురాజుల విన్యాసాల మధ్య బోనాల ఊరేగింపు ఘనంగా కొనసాగింది. అనంతరం భక్తులు అమ్మవారికి నైవేద్యం సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ఆలయ సమీపంలో భక్తులకు అమ్మవారి దర్శనం అనంతరం తీర్థప్రసాదం, అన్నప్రసాదం నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామస్తులు, భక్తులు పాల్గొన్నారు.

క్రీడలతో మానసిక ఉల్లాసం

కొత్తూరు: క్రీడలతో మానసిక ఉల్లాసం లభిస్తుందని జెడ్పీటీసీ ఎమ్మె శ్రీలత అన్నారు. మండలంలోని ఎస్‌బీపల్లి గ్రామంలో సోమవారం క్రికెట్ టోర్నమెంట్‌ను ఆమె ప్రారంభించారు. అదేవిధంగా పెంజర్ల గ్రామంలో గల బీరప్ప ఆలయంలో నిర్వహించిన స్వామివారి కల్యాణ వేడుకల్లో ఆమె పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం జెడ్పీటీసీ మాట్లాడుతూ.. దైవచింతన కలిగిన వారు ఇతరులకు సాయం చేయడంతో పాటు ప్రేమానురాగాలతో మెలుగుతారని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు సత్యనారాయణ, శ్రీశైలం పాల్గొన్నారు.


క్రికెట్ టోర్నమెంటును ప్రారంభిస్తున్న శ్రీలత

ఇంటి పన్ను చెల్లించండి

మున్సిపల్ కమిషనర్ వాణిరెడ్డి

పహాడీషరీఫ్: 2024–25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఇంటి పన్ను మొత్తాన్ని ఈ నెల 30లోపు చెల్లించిన గృహ యజమానులకు 5 శాతం రాయితీ ఇవ్వనున్నట్లు జల్‌పల్లి మున్సిపాలిటీ కమిషనర్ అల్లూరి వాణిరెడ్డి పేర్కొన్నారు. సోమవారం ఆమె విలేకర్లతో మాట్లాడుతూ.. ప్రజలు రాయితీ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఇంటింటికి వసూలుకు వచ్చే బిల్ కలెక్టర్, మున్సిపల్ కార్యాలయం, ఆన్‌లైన్‌లో ఏదో ఒక రూపేణా చెల్లించుకోవచ్చన్నారు. మున్సిపల్ అభివృద్ధికి సహకరించాలని ఆమె కోరారు.

వైభవంగా బీరప్ప ఉత్సవాలు


బోనాల ఊరేగింపు

మొయినాబాద్: డోలు తాళాల చప్పుళ్లు.. పోతురాజుల విన్యాసాల మధ్య బీరప్ప బోనాల ఊరేగింపు అంగరంగ వైభవంగా కొనసాగింది. మండల పరిధిలోని సురంగల్‌లో బీరప్ప ఉత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా సోమవారం బీరప్ప బోనాల ఊరేగింపు చేపట్టారు. భక్తులు బోనాలతో ఆలయానికి చేరుకొని స్వామివారికి నైవేద్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం బీరప్పస్వామి, కామరాతి కల్యాణోత్సవాన్ని కనుల పండువగా నిర్వహించారు. ఉత్సవాల్లో మాజీ సర్పంచ్‌లు అవుసుల లావణ్య, మేకల రాంచంద్రయ్య, గడ్డం లావణ్య, మాజీ ఉప సర్పంచ్‌లు గడ్డం అంజిరెడ్డి, యాలాల జైపాల్‌రెడ్డి, యాదమ్మ, మాజీ వార్డు సభ్యుడు గడ్డం వెంకట్‌రెడ్డి, నిర్దుల మహేందర్‌రెడ్డి, శంకర్, మల్లేశ్, మహేందర్‌రెడ్డి, ఎట్టయ్యగౌడ్, విక్రంరెడ్డి, నాయకులు భాస్కరాచారి, సీతారాంరెడ్డి, కృష్ణారెడ్డి, యాదగిరియాదవ్, ప్రభుయాదవ్, రాజు యాదవ్, జగన్, మైసయ్య, భిక్షపతి, సుందరయ్య, శివ, శ్రీనివాస్‌యాదవ్, అంజయ్య, కుమార్‌యాదవ్, జనార్దన్‌రెడ్డి, మల్లేశ్, అంజియాదవ్, మల్లేశ్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ఆధ్యాత్మికతతో మానసిక ప్రశాంతత


గౌరీ సతీశ్, భీమ్‌భరత్‌లను సన్మానిస్తున్న నిర్వాహకులు

మొయినాబాద్‌రూరల్: ఆధ్యాత్మికతతో మానసిక ప్రశాంతత లభిస్తుందని టీపీసీసీ అధికార ప్రతినిధి గౌరీ సతీశ్, చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇన్‌చార్జి పామెన భీమ్‌భరత్‌లు అన్నారు. మండల పరిధిలోని నక్కలపల్లి గ్రామంలో బీరప్ప, బొడ్రాయి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఒగ్గు పూజారులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని నైవేద్యాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు నాయకులను సన్మానించి, తీర్థప్రసాదాలు అందజేశారు.

నేత్రపర్వంగా విగ్రహ ప్రతిష్ఠాపన

పహాడీషరీఫ్: మామిడిపల్లి రంగనాయకుల కాలనీలోని సిద్ధి రామలింగేశ్వరస్వామి దేవాలయంలో సోమవారం విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమం శాస్త్రోక్తంగా కొనసాగింది. వేద పండితుల మంత్రోచ్ఛరణల నడుమ పుష్యమి నక్షత్రయుక్త వృషభలగ్నం ఉ.8.26 గంటలకు మహాగణపతి, శివలింగ, నందీశ్వర, పార్వతీ దేవి, మహావిష్ణు, సూర్య భగవానుడు, శిఖర కలశం, ధ్వజస్తంభం నూతన యంత్ర విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం జరిగింది. వందలాది మంది భక్తులు వీక్షిస్తుండగా ప్రాణ ప్రతిష్ఠాపనం, నేత్రోన్మీలనం, పూర్ణాహుతి, హోమ రక్షాధారణ చేశారు. ఈ ప్రతిష్ఠాపన మహోత్సవానికి విచ్చేసిన ఎమ్మెల్యే సబితారెడ్డికి నిర్వాహకులు, కార్పొరేటర్ యాతం పవన్‌కుమార్ యాదవ్ పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆమె దేవతామూర్తులను దర్శించుకున్నారు. కార్యక్రమంలో విగ్రహ దాత ఎస్ఎంఎస్ ఎంటర్‌ప్రైజెస్ రాజేష్ మాధురి, భాస్కర్, శ్రీరాములు, రామకృష్ణ, రవి, సైదులు, విజయ పాల్గొన్నారు.

కష్టపడి పనిచేస్తే గెలుపు ఖాయం


ప్రచారంలో పాల్గొన్న నాయకులు, ఎంపీ అభ్యర్థి తనయుడు కొండా విశ్వజిత్‌రెడ్డి

ఇంటింటి ప్రచారంలో మండల నాయకులు

చేవెళ్ల: ప్రతీ కార్యకర్త కష్టపడి పనిచేస్తే లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ గెలుపు ఖాయమని ఆ పార్టీ మండల అధ్యక్షుడు దేవర పాండురంగారెడ్డి, ప్రధాన కార్యదర్శి అత్తెల్లి అనంత్‌రెడ్డిలు అన్నారు. మండల కేంద్రంలో సోమవారం బీజేపీ ఎన్నికల ప్రచారాన్ని లక్ష్మీవేంకటేశ్వరస్వామి దేవాలయంలో పూజలు నిర్వహించి ప్రారంభించారు. ఈ ప్రచార ప్రారంభ కార్యక్రమంలో ఎంపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి తనయుడు కొండా విశ్వజిత్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. చేవెళ్ల పార్లమెంట్ సీటు బీజేపీ ఖాతాలోనే పడుతుందని చెప్పారు. కాంగ్రెస్, బీఆర్ఎస్‌లకు ప్రజలు ఓట్లు వేసే పరిస్థితి లేదన్నారు. పదేళ్ల అధికారంలో ఉండి ఏమి చేయలేని బీఆర్ఎస్ ఇప్పుడు కొత్తగా చేసేది ఏమి లేదని విమర్శించారు. ఇక కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయటంలో పూర్తిగా విఫలమైందన్నారు. బీజేపీతోనే అభివృద్ధి సాధ్యమన్నారు. కేంద్రం అందిస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రజలకు వివరించి వారిని బీజేపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డికే ఓటు వేయాలని కోరుతున్నామని చెప్పారు. రెండురోజుల పాటు ఇంటింటికీ కరపత్రాల పంపిణీ కార్యక్రమం కొనసాగుతుందన్నారు. కార్యక్రమంలో నాయకులు వైభవ్‌రెడ్డి, ఎ.శ్రీను, అభిలాష్, శ్రీనివాస్‌రెడ్డి, ప్రవీణ్, అశోక్, చంద్రశేఖర్‌రెడ్డి, విఠలయ్య, తదితరులు ఉన్నారు.

అరుణోదయ క్లబ్ సేవలు ప్రశంసనీయం

చేవెళ్ల: మండలంలో అరుణోదయ యూత్ క్లబ్ ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాలను చేస్తూ ముందుకు నడుస్తోందని క్లబ్ అధ్యక్షుడు జూలకంటి పాండురంగారెడ్డి అన్నారు. శంకర్‌పల్లి మండలంలో ఆ క్లబ్ ఆధ్వర్యంలో సోమవారం విభూది సురేశ్ మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్‌లో విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ముగింపు బహుమతుల కార్యక్రమంలో పాల్గొన్న పలువురు మండల నాయకులు మాట్లాడుతూ.. క్లబ్‌లో ప్రధాన కార్యదర్శిగా పనిచేసి ఇటీవల ఆకస్మిక మరణం పొందిన విభూది సురేశ్(లాలి) మరణం బాధాకరమన్నారు. ఆయన లేని లోటు తీర్చలేనిదన్నారు. ఈ సందర్భంగా అతని పేరుపైనే నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్‌లో విజేత జట్టుకు రూ.5వేల నగదు బహుమతి, ద్వితీయ బహుమతి 2500ల రూపాయల నగదు, షీల్డ్‌లను ఇరుజట్లకు అందజేశారు. యూత్‌ను ప్రోత్సహించేందుకు ఇలాంటి టోర్నమెంట్‌లు నిర్వహించటం సంతోషకరమన్నారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమంలో పాల్గొన్న పలువురు శంకర్‌పల్లి మండల నాయకుడు సాత ప్రవీణ్‌కుమార్ 10వేలు, యూత్ క్లబ్ అధ్యక్షుడు జూలకంటి పాండురంగారెడ్డి 50వేలు, మజ్జు కుద్దూస్‌లు 10వేల రూపాయలను సురేశ్ కుటుంబా నికి అందజేశారు. ఆయన మృతికి అంతా సానుభూతి తెలిపారు. క్లబ్ సేవలను పలువురు ప్రశంసించారు. కార్యక్రమంలో క్లబ్ గౌరవ అధ్యక్షుడు ప్రకాశ్‌గుప్తా, మాజీ అధ్యక్షుడు వెంకట్‌రెడ్డి, శ్రీధర్‌గౌడ్, నాయకులు మోహన్‌రెడ్డి, ప్రవీణ్‌కుమార్, ప్రణీత్‌కుమార్, మోహన్, నాగభూషనం, సంజీవ్‌కుమార్, గోవర్ధన్‌రెడ్డి, మల్లేశం, యాదయ్యగౌడ్, గౌస్ తదితరులు ఉన్నారు.


విభూది సురేశ్ కుటుంబానికి నగదు అందిస్తున్న క్లబ్ సభ్యులు, నాయకులు

జనజాతరకు తరలిన ముదిరాజ్ నాయకులు


జెండా ఊపి ర్యాలీని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

షాద్‌నగర్: లోక్‌సభ ఎన్నికల్లో భాగంగా సోమవారం నారాయణపేట జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన జన జాతర బహిరంగ సభకు షాద్‌నగర్ నుంచి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ముదిరాజ్ సంఘం నాయకులు తరలివెళ్లారు. ఈ వాహనాల ర్యాలీని ఎమ్మెల్యే జెండా ఊపి ప్రారంభించారు. సీఎం రేవంత్‌రెడ్డి హాజరైన ఈ సభకు షాద్‌నగర్ నుంచి 120 వాహనాల్లో నాయకులు తరలివెళ్లారు. ఈ సందర్భంగా పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయం ఎదురుగా ఉన్న పండుగ సాయన్న విగ్రహానికి ఎమ్మెల్యే వీర్లపల్లి, మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్‌రెడ్డి, నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు శ్యాంసుందర్‌రెడ్డి, చల్లా శ్రీకాంత్‌రెడ్డి, చెన్నయ్య, శ్రీశైలం, అంచ రాములు, శ్రీధర్, రాజు ఉన్నారు.